# మొహర్రం వేడుకల్లో వేట కొడవళ్ళ సాంప్రదాయం..!

**-ఆమిద్యాల గ్రామంలో వైభవంగా కొనసాగుతున్న వేడుకలు**



ఆమిద్యాల గ్రామంలో చిన్న సరిగెత్తు సందర్భంగా కొనసాగిన పీర్ల ఊరేగింపు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో జరిగే మోహర్రం వేడుకల్లో వేట కొడవళ్ళ సాంప్రదాయం కొనసాగుతోంది. శుక్రవారం చిన్న సరిగెత్తు సందర్భంగా పీర్లను ఊరేగించగా అనాధి వస్తున్న సాంప్రదాయం ప్రకారం యువకులు వేట కొడవళ్ళను చేతబట్టి నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతి ఏడాది జరిగే మోహర్రం వేడుకల్లో ఆమిద్యాల గ్రామం విశిష్ట స్థానం సంపాధించుకొంటోంది. వేట కొడవళ్ళతో పీర్ల ఊరేగింపుల్లో పాల్గొనడం తరతరాలు వస్తున్నా శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలుగకుండా ఇక్కడ ప్రశాంతంగా వేడుకలు కొనసాగడం విశేషంగా



పీర్ల ఊరేగింపులో వేట కొడవళ్ళతో ఎగురుతున్న యువకులు

చెప్పవచ్చు. పోలీసులు కూడా ఈ గ్రామంలో జరిగే వేడుకల్లో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు, నిఘా కొనసాగిస్తున్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ ట్రిపుల్ ఈ విభాగాధిపతిగా జి.రాజేష్‌కుమార్

**-పలువురికి అదనపు బాధ్యతలు అప్పగించిన ప్రిన్సిపాల్ కె.అష్రాఫ్ అలీ**

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త



అదనపు బాధ్యతల పత్రాన్ని అందుకొంటున్న జి.రాజేష్‌కుమార్

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ విభాగాలకు పలువురు అధ్యాపకులకు ప్రిన్సిపాల్ కె.అష్రాఫ్ అలీ అదనపు బాధ్యతలను అప్పగించారు. కళాశాల ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు బదిలీ కావడంతో ఆ బాధ్యతలను అధ్యాపకులు జి.రాజేష్ కుమార్ కు అప్పగించారు. అదేవిధంగా మీడియా ఇంచార్జ్‌గా సి.మహబూబ్ సుభాన్, విద్యార్థుల కౌన్సిలింగ్, ప్రథమ చికిత్స బాధ్యతలను కె.వెంకటేష్‌నాయక్‌కు అప్పగించారు.

# విజిలెన్స్ అధికారుల దాడులు - స్టోర్ సీజ్

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త



విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్న దృశ్యం

జిల్లా విజిలెన్స్ విభాగం అడిషనల్ సూపరింటెండెంట్ వైబిపిఎఫ్ ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం అధికారులు గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పౌరసరఫరాల శాఖ సంబంధిత స్టోర్లపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు షాపు నంబర్ 57లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భౌతిక నిల్వల్లో తేడా వుండడంతో స్టోర్‌ను సీజ్ చేశారు. ఈ మేరకు 6 ఏ కేసు నమోదు చేసి రెవిన్యూ శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో ఏఇ రవీంద్ర, సిఎస్‌డిటి ప్రవీణ్‌కుమార్, విఆర్ఓ ఆదినారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త



విద్యార్థులకు నగదు పురస్కారాలు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని బేతాపల్లి గ్రామంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భారీఎత్తున నగదు పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 52 వేల రూపాయల నగదును ఉపాధ్యాయురాలు నిరుపమ పంపిణీ చేశారు. అదేవిధంగా గోపాల్, మాదన్నలు 8 వేల రూపాయల విలువైన కుర్చీలను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రంగనాథ్, ఉపాధ్యాయులు రామకృష్ణ, ఓబులపతి, సులోచన, విజయకుమారి, నాగరాజు, రత్నకుమారి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మహా మేళాను విజయవంతం చేయండి

గుంతకల్లు, జూలై 4 ప్రభాతవార్త



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

ఈనెల 7న ఒంగోలులో జరుగనున్న మాదిగ మహా మేళాను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమిలింగ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మేళాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లగా అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్గీకరణకు సహకరించిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ధన్యవాదాలు తెలియచేయడానికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని పేర్కొన్నారు. మేళాకు ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షులు సంపత్, నాయకులు రమేష్, కిరణ్, మురళి, మల్లి, హనుమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పధానమంత్రి పంటల బీమాకు ప్రీమియం చెల్లించండి

**-రైతులకు విజ్ఞప్తి చేసిన మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్**

గోరంట్ల, జూలై 4 ప్రభాతవార్త

రైతులకు పంట నష్టం జరిగినప్పుడు ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులు నష్టపోకుండా పంటలకు బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్‌కు శ్రీసత్యసాయి జిల్లాకు వాతావరణ ఆధారిత పథకంలో వేరుశనగ, పత్తి, టమోట, దానిమ్మ, మోసంబి(చీనీ) పంటలకు మరియు దిగుబడి ఆధారిత పథకంలో వరి, మొక్కజొన్న, కంది, రాగులు, ఆముదం పంటలకు రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. ప్రీమియంను బ్యాంకులో లోన్ వున్న రైతులు బ్యాంక్‌లోను, లోన్ లేని రైతులు సిఎస్‌సి సెంటర్ లేదా బ్యాంక్‌లో కానీ మొబైల్ యాప్ ద్వారా గాని చెలించవచ్చన్నారు. గోరంట్ల మండల రైతులు వారు సాగుచేసిన పంటలకు బీమా చేసుకోవాలన్నారు. బీమా కట్టిన రైతులు ఖచ్చితంగా ఈ పంటలో వారువేసిన పంటను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఏ సర్వే నెంబర్‌లో ఏ పంటను వేసివుంటే అదే పంటకు బీమా చెల్లించాలని లేనిచో బీమా వర్తించదన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్ తెలియచేశారు.

**ఏ పంటకు ఎంత బీమా :** వేరుశనగ పంటకు ఎకరాకు 640 రూపాయలు చెల్లిస్తే 32 వేలు, పత్తికి 1,900 చెల్లిస్తే 38 వేలు, టమోటకు 1,600 చెల్లిస్తే 32 వేలు, మోసంబి (చీనీ)కి 2,750 చెల్లిస్తే 55 వేలు, దానిమ్మకు 3,750 చెల్లిస్తే 75 వేలు, వరికి 200 చెల్లిస్తే 40 వేలు, మొక్కజొన్నకు 165 చెల్లిస్తే 33 వేలు, కందికి 202 చెల్లిస్తే 20 వేలు, రాగి పంటకు 100 చెల్లిస్తే 20 వేలు, ఆముదం పంటకు 100 చెల్లిస్తే 20 వేల రూపాయల నష్టపరిహారం అందుతుందని ఏఓ తెలిపారు.

**ప్రీమియం చెల్లించుటకు ఆఖరి తేదీలు :** వేరుశనగ, పత్తి, టమోట పంటలకు బీమా కొరకు ప్రీమియం చెల్లించే రైతులు ఈ నెల 15వతేదీలోపు చెల్లించాలని, మోసంబి(చీనీ), దానిమ్మ పంటలకు ప్రీమియం చెల్లించే రైతులు ఈనెల 15లోపు చెల్లించాలని, మొక్కజొన్న, కంది, ఆముదం, రాగి పంటలకు ఈ నెల 31వరకు గడువు వుందని వ్యవసాయాధికారి తెలిపారు.

# అనారోగ్యంతో సీనియర్ అసిస్టెంట్ హెచ్.వన్నప్ప మృతి

**-స్వగ్రామం వెలిగొండలో పూర్తి అయిన అంత్యక్రియలు**



అనారోగ్యంతో మృతి చెందిన ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ హెచ్.వన్నప్ప (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న హెచ్.వన్నప్ప (48) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతుండగా దాదాపు 20 రోజుల క్రితం హైబీపీతో మెదడులో నరాలు చిట్లడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం బెంగళూరు సెయింట్ జాన్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన వెలిగొండకు తరలించి శుక్రవారం మధ్యాన్నం అంత్యక్రియలు నిర్వహించారు. హెచ్.వన్నప్పకు భార్య లలితమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# డిమాండ్ల పరిష్కారంకై ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త

ఆర్టీసి కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఆర్టీసి డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, హసన్‌సాహెబ్ తదితరులు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసి కొనుగోలు చేయాలని, పెండింగ్‌లో వున్న ప్రమోషన్లు ఇవ్వాలని, డిఏ బకాయిలు చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రెసిడెంట్ శ్రీనివాసులు,ఇ ఇసిఎస్ డెలికేట్ పికె రాముడు, శ్రీనివాసులు, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

బత్తలపల్లి, జూలై 4 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

విప్లవవీరుడు, స్వాతంత్రం కోసం బ్రిటిషర్ల చేతిలో అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మన్యం, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో మన్యం వీరులతో కలిసి బ్రిటిష్ పాలకుల గుండెల్లో విల్లంబులతో దాడి చేసి వారి చేతుల్లోనే అసువులు బాసిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యం.నరసింహా నాయుడు, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి.క్రిష్ణప్ప, పరిపాలన అధికారి జి.శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వ నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**రూ. 1,01,050లు స్వాధీనం**

బత్తలపల్లి, జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో మెరుపు దాడి చేసి 11 మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 1,01,050లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని మారుతి నగర్ లో జొన్నలగడ్డ రంగ నాయుడు ఇంటి పక్కన ఉన్న రంగా నాయుడు కు చెందిన రేకుల షెడ్డులో జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఆఫీస్ సిబ్బంది, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్తో పాటు సిబ్బంది కలిసి మెరుపు దాడి చేసామన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 1,01.050ల నగదుతో పాటు నాలుగు మోటర్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని కోర్టు ముందు హాజరు పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తోపాటు బత్తలపల్లి ఎస్ఐసోమశేఖర్, డీఎస్పీ ఆఫీస్‌సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దామోదర్, కానిస్టేబుల్ వెంకటేష్, భాను తేజ, పరంధామా, ప్రవీణ్ బత్తలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, గంగాధర్ కాన్స్టేబుల్ సుదర్శన్ నాయుడు, జనార్ధన్, రామాంజనేయులు, ఆంజనేయులు, హోంగార్డులు నారాయణస్వామి, బాల నాయుడు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లతో ఆత్మీయ సమావేశం

**ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,**

మడకశిర టౌన్ జులై 4 ప్రభాతవార్త,



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పోలీస్ శాఖ తో మాట్లాడి సమస్య లేకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఆటో మీద పోలీస్ స్టేషన్ వారు ప్రతి ఆటోకు ఇచ్చిన సీరియల్ నంబర్ను ఆటో మీద ముద్రించుకోవాలని ఆటో ఎక్కిన ప్యాసింజర్లను జాగ్రత్తగా వారి గమ్యస్థానానికి చేరవేయాలని అవాంఛనీయ ఘటనాలకు ఆటో డ్రైవర్లు వెళ్ళకూడదని సూచించారు.నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లు కర్ణాటక మద్యం తరలించడం గాని తరలించే వారిని చూసిన, పేకాట శిబిరాలను చూసిన మాకు ఎస్ఎంఎస్ చేయాలని సూచించారు.ఆటో నడిపేటప్పుడు దుసురుగా ప్రవర్తించకుండా అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయకుండా ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని డ్రైవర్లు లైసెన్స్ చేయించుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడప రాదని సూచించారు.రోళ్ళ, ఆగళి, గుడిబండ, అమరాపురం, మండల కేంద్రంలో ఆటోలకు సుంకాలు వసూలు చేస్తున్న విషయం ఎమ్మెల్యే. మాజీ ఎమ్మెల్సీ ల దృష్టికి రావడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి రేపటి నుంచి సుంకాలు లేకుండా ఆటో తోలుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఒకవేళ ఎవరైనా సుంకాలు వసూలు చేస్తే మాకు ఫోన్ ద్వారా ఎస్ఎంఎస్ చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు, కౌన్సిలర్లు, పోలీస్ శాఖ అధికారులు. ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం..

**నాణ్యమైన కందుల మినీకిట్ల పంపిణీ..**

ధర్మవరం రూరల్ జూలై 4 ప్రభాతవార్త



రైతులకు కందుల మినీ కిట్లు అందజేస్తున్న అధికారులు నాయకులు

రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరమావధి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆహార భద్రత మిషన్ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ ఎన్ ఎఫ్ ఎస్ ఎం) కింద, తురబి పంటలకు ప్రోత్సాహంగా నాణ్యమైన కందుల మినీకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించబడిన మొత్తం 10,473 కిట్లకు (మొత్తం 418.92 క్వింటాళ్లకు) పైగా నాణ్యమైన విత్తనాలను నాలుగు మండలాలకు చెందుతున్న అర్హులైన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. వాటిలో ధర్మవరం మండలానికి 2,758 కిట్లు, బత్తలపల్లి మండలానికి 2,085 కిట్లు, తాడిమరి మండలానికి 1,380 కిట్లు, ముదిగుబ్బ మండలానికి 4,250 కిట్లు కేటాయించడం జరిగింది. ఇది ఒక రకంగా రైతుల ఆశలకి నిలయంగా మారిన పథకంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన వినీలీ మిషన్ ద్వారా మిల్లెట్లతో పాటు కందుల పంటలకు నాణ్యమైన విత్తనాలు, శిక్షణ, ఆర్థికసాయాన్ని కల్పించడంద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా, ఆదాయ స్థాయిలో వృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్రం విస్తృత ప్రణాళికలు రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హరీష్ బాబు మాట్లాడుతూ - రైతన్నల బాగోగులు పట్టించుకునే ప్రభుత్వం కేంద్రంలో ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు మద్దతుగా వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. ఈరోజు పంపిణీ చేసిన కందుల మినీకిట్లు రైతుల పంటల నాణ్యతను పెంచి, వారికొక భరోసా కలిగిస్తాయి అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా రైతుకు భరోసా, భవిష్యత్తుకు అండగా నిలబడుతున్నది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అని హరీష్ బాబు పేర్కొన్నారు. రైతన్నల అభివృద్ధే మన ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎల్. లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎమ్. ముస్తఫా, ఎం.పి.ఈ.ఓ రాజేశ్వరి, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ, ధనుంజయ, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి రైతులను తక్షణమే ఆదుకోండి...

**- వైఎస్ఆర్సిపి డిమాండ్**

మడకశిర టౌన్ జులై 4 ప్రభాతవార్త ,

నియోజకవర్గం లోని రైతులు సాగు చేసి నా విత్తన పత్తి కొనుగోలు చేస్తామని చెప్పిన కంపెనీలు కేవలం ఎకరాకు రెండు నుండి రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని తెలియజే యడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ శాఖ సహా సంచాలకులకు మండల తాసిల్దార్ కు వినతిపత్రం ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి, పార్టీ వక్కలిగ విభాగ అధ్యక్షులు రంగే గౌడ్ లు అందజేశారు.నియోజకవర్గ వ్యాప్తిగా దాదాపు ఐదువేల ఎకరాలలో పత్తిని రైతులు సాగు చేస్తున్నారని,ప్రస్తుతం కంపెనీలు వ్యవహరిస్తున్నా వైఖరి వలన రైతులు 200 కోట్ల రూపాయలు నష్టపోతున్నారని, రైతులకు పెట్టుబడే పంట పూర్తి అయ్యే సమయానికి దాదాపు 100 కోట్ల రూపాయలు అవుతుందని వారు పేర్కొన్నారు. కూలీల కూడా మెరుగైన కూలీతో 20 లక్షల పని దినాలు లభిస్తాయని వారికి కూడా ఇబ్బంది ఎదురవుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల పండించిన మొత్తం ఉత్పత్తిని కొనుగోలు చేయించాలని గతంలో వలె పెట్టుబడికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కంపెనీలను అంగీకరించే చర్యలు తీసుకొని పక్షంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఉత్పత్తి అయ్యే విత్తనాలను కొనుగోలు చేసి రైతులఆదుకోవాలని ఇప్పటికే రైతులు తీవ్రఆందోళనతోఉన్నారని కొంతమంది రైతులు పంటలు కూడా తొలగిస్తున్నారని వారు ఆ వినతి పత్రంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం గత సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న కరువు మండలాలుగా ప్రకటించకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శించింది ఈ విషయంలో ఉదాసీన వైఖరి వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఈవిషయంలో అసలుపట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గంగాధర్ గౌడ్, యువజన విభాగ అధ్యక్షుడు శేషాద్రి బూత్ కమిటీ విభాగ అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, పత్తి రైతు నాయకులు జిల్లెడు గుంట మనోహర్ రెడ్డి, అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి సంకరగల్లు ఎంపీటీసీ నాగేంద్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

# ఆర్టీసీలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి...!



సమాచారాన్ని తెలియజేస్తున్న డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం రూరల్ జూలై 4 ప్రభాతవార్త

ఆర్టీసీలో అవసరమైన సమయంలో డ్రైవర్లుగా (ఆన్ కాల్ డ్రైవర్లు) విధులు నిర్వహించేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెవీ లైసెన్స్ కలిగి కనీసం 18 నెలల అనుభవం, ఆర్టీవో కార్యాలయంలో క్లియరెన్స్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ కలిగి 25 నుంచి 45 ఏళ్లలోపు కలిగి ఉండి అర్హత కలిగిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 10వ తారీఖు లోపు డిపో మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయవలసిందిగా డిపో మేనేజర్ సత్యనారాయణ తెలియజేశారు.

# ఇంటింటికి ఏడాది పాలనపై కరపత్రాల పంపిణీ కార్యక్రమం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరాపురం జులై 4 ప్రభాతవార్త

మండల పరిధిలో వి అగ్రహారం, కే శివరం గ్రామాలలో శుక్రవారం సుపరిపాలనతో తొలి అడుగు అనే కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలు తెలియజేసే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్పలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరం నందు లక్ష్మి రంగనాథ స్వామి దేవాలయం నందు విశేష పూజలు అనంతరం ఇంటింటికి వెళ్లే కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి , శివరుద్రప్ప, మారుతి ప్రసాద్ ,దాదా పీర్ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు , మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరుపాక్ష ,మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ ధనుంజయ డీలర్‌ఉమేష్,రాధాకృష్ణ, చంద్రశేఖర్ గౌడ్, శివరం నందు పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, నాయకులు పేలుబండ రామన్న, డీలర్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్, గుజ్జారప్ప మల్లికార్జునప్ప, చెరువు ప్రెసిడెంట్ వీర మల్లప్ప, సీతారామప్ప, గోవిందప్ప, హనుమంతరాయ , ఫీల్డ్ అసిస్టెంట్లు గిరీష్, మంజునాథ్, రవి, ఈశ్వరప్ప లింగరాజు ఎంపీటీసీ ఓంకార్ స్వామి, డీలర్ నాగరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు . విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేయడంతో పాటు వారి సమస్యలను అక్కడికక్కడే మన టిడిపి ఆప్ ద్వారా టిడిపి కార్యాలయానికి పంపే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు .ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు సీనియర్ నాయకులు నరసింహమూర్తి శివ రుద్రప్ప, నాగరాజు నవీన్ కుమార్ మంజు తారక్ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దాల్మిల్ సూరి పై చీటింగ్ కేసు నమోదు.

కొత్తచెరువు జూలై 4 ప్రభాతవార్త.




సి .పవన్ కళ్యాణ్ దాల్మిల్ సూరి 57 లక్షలు రూపాయలు మోసం చేశాడని సీఐ జి ఎం శంకర్ ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాల్మిల్ సూరి విజయవాడ అనంతపురం తదితర ప్రాంతాలకు చెందిన రైతులతో ఐరన్, మొక్కజొన్న తదితర ధాన్యాలను కొనుగోలు చేసి కొంత మొత్తం చెల్లించి మిగతా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో సీఐ మారుతి శంకర్ కి ఫిర్యాదు చేశారు పోలీసులు అందించిన వివరాలు ఇలా కృష్ణాజిల్లా విజయవాడ నగరం గవర్నర్ పేట కి చెందిన చిరుగుడు పవన్ కళ్యాణ్ లేట్ సాంబశివరావు , వయసు 47 సంవత్సరాలు, తండ్రి లేట్ సాంబశివరావు, ఐరన్ ట్రేడింగ్ వ్యాపారం చేస్తూ జీవనం చేస్తున్నాడు ఇతను కొత్తచెరువు గ్రామంలో గల వైసిపి నాయకులు దాల్మిల్ సూరి అనే వ్యక్తి వద్ద నుండి ఐరన్ కొనడానికి ఫిర్యాది మొత్తం ..1.91.,86,113 /రూపాయలు అతనికి వివిధ రూపాలలో బదిలీ చేసినాడని అంతలో కొంత ఐరన్‌ని దాల్మిల్‌సూరి పంపినాడని మిగిలినకానీ67.47.,058 /రూపాయలు ఇవ్వకుండా మోసంచేశారు అలాగే అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఏకొండాపురం గ్రామానికి చెందిన పరిమళ ఓబుల నాయుడు వయసు వయసు 55 సంవత్సరాలు తండ్రి శేషన్న ఇతను మొక్కజొన్న వ్యాపారం వలన జీవనం చేస్తూ తన చుట్టుపక్కల ఉన్న రైతుల వద్ద నుండి సరుకు కొని కొత్తచెరువు గ్రామానికి చెందిన దాల్మిల్ సూరికికి సుమారు 50 లక్షల విలువచేసే మొక్కజొన్న సరుకులు పంపినాడు అందులో కొంత మొత్తం ఆయన చెక్కులు డబ్బులు ద్వారా పంపడం జరిగింది ఇంకా 16,46,148/ రూపాయలు ను అతను ఇవ్వకుండా మోసం చేశారని శుక్రవారం కొత్తచెరువు పోలీస్ స్టేషన్ లో సీఐ మారుతి శంకర్ కి ఫిర్యాదు చేశారు రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

# కొంకల్లులో డెంగ్యూ జ్వరంతో వృద్ధుడు మృతి

**నివారణ చర్యలు ప్రారంభించిన అధికారులు**

గుడిబండ జూలై 4 ప్రభాతవార్త



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో ఇటీవల డెంగ్యూ వ్యాధితో తిప్పన్న అనే వృద్ధుడు మృతి చెందడంతో అప్రమత్తమైన అధికారులు నివారణ చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కేశవరెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో వ్యాధి ప్రబలకుండా జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్స అందించేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు.తదనంతరం గ్రామంలో డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్, సర్పంచ్ కవిత ఓబన్న, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, హరీష్ సిబ్బంది పాల్గొని పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించి గ్రామంలో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికులు గ్రామంలో ఉన్న నీటి తొట్టెలు, మురికి కాలువలను శుభ్రం చేసి, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ నిర్వహించి, గ్రామంలో ఉన్న చెత్తాచెదాలను తొలగించారు.

